## క్లుప్తంగా

### లక్ష్యం వైపు అడుగులు వేయాలి



హసన్‌పర్తి: ప్రతీ విద్యార్థి లక్ష్యం వైపు అడుగు వేయాలని అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ బి.నరేందర్‌రెడ్డి సూచించారు. నగరంలోని అల్ఫోర్స్ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో 'అల్ఫోర్స్ డాజిల్ -2023' పేరుతో శనివారం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు చదువుతో పాటు సాంస్కృతిక కార్యక్రమాల్లో రాణించాలని తెలిపారు. విద్యార్థుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### మహేందర్‌జీ సేవలు అపారమైనవి



కరీమాబాద్: వరంగల్ జిల్లాలో రెవెన్యూకు సంబంధించిన సమస్యల పరిష్కారంలో మహేందర్‌జీ సేవలు అపారమైనవని కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. వరంగల్ ఆర్డీఓగా పనిచేసి హనుమకొండ అడిషనల్ కలెక్టర్‌గా బదిలీపై వెళ్లిన మహేందర్‌జీ వీడ్కోలు సమావేశం కలెక్టరేట్‌లో రెవెన్యూ ఉద్యోగుల అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించి ఘనంగా సన్మానించారు. అడిషనల్ కలెక్టర్లు శ్రీవత్స, అశ్విని తానాజీ వాకాడే, ఆర్డీఓ వాసుచంద్రతోపాటు టీఎన్‌జీవోస్, టీజీవోస్, ట్రెసా బాధ్యులు, తహసీల్దార్లు, ఉద్యోగులు పాల్గొన్నారు.

### అభివృద్ధికి అధిక ప్రాధాన్యం



హన్మకొండ: వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పనకు స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ అధిక ప్రాధాన్యం ఇస్తున్నారని భారత జాగృతి రాష్ట్ర ఉపాధ్యక్షుడు దాస్యం విజయ్‌భాస్కర్ అన్నారు. గ్రేటర్ వరంగల్ పరిధి 58వ డివిజన్ హనుమకొండలోని శ్రీనగర్ కాలనీ (నార్త్)లో సీసీ రోడ్లు, డ్రెయినేజీ నిర్మాణ పనులను స్థానికులతో కలిసి విజయ్‌భాస్కర్ శనివారం ప్రారంభించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ 58వ డివిజన్ అధ్యక్షుడు కందేరావు నర్సింహరావు, శ్రీనగర్ కాలనీ (నార్త్) అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు కొండల్ రావు, కార్యదర్శి మహమ్మద్ ఖదీర్, కాలనీ వాసులు శ్యామ్, రమేష్ రెడ్డి, రఘుపతిరావు, సమ్మారావు, శ్రావణ్‌కుమార్, విద్యాసాగర్, శ్యాంసుందర్ రావు, భిక్షపతి, బీఆర్ఎస్ నాయకులు జయపాల్, సుదర్శన్, మధు, ఆరిఫ్, అరుణ్, మహేందర్ పాల్గొన్నారు.

### పెరిగిపోతున్న నిరుద్యోగం



హసన్‌పర్తి: దేశంలో నిరుద్యోగం, రైతుల ఆత్మహత్యలు, మహిళలపై లైంగిక దాడులు పెరిగిపోతున్నాయని సీపీఎం రాష్ట్ర నాయకుడు బండారి రమేష్ ఆందోళన వ్యక్తం చేశారు. హసన్‌పర్తి మండల కేంద్రంలోని శుభమస్తు గార్డెన్‌లో నిర్వహిస్తున్న సీపీఎం రాజకీయ శిక్షణ తరగతుల్లో భాగంగా రెండవ రోజు శనివారం జరిగిన కార్యక్రమానికి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ప్రజా సమస్యలను కేంద్రప్రభుత్వం పట్టించుకోకుండా కులం, మతం పేరిట ప్రజలను పక్కదారి పట్టిస్తోందని విమర్శించారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు గాదె ప్రభాకర్‌రెడ్డి, చుక్కయ్య, ఉప్పలయ్య, వాంకుడోతు వీరన్న, గొడుగు వెంకట్‌రెడ్డి, గుమ్మడి రాములు, నాయకులు తిరుపతి, మంద సంపత్, లింగయ్య పాల్గొన్నారు.

### చట్టబద్ధత కల్పించాలి



కాజీపేట: ఎస్సీ వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమయిందని ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జ్ అంబాల చంద్రమౌళి విమర్శించారు. కాజీపేట మీడియా పాయింట్ ఆవరణలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత సార్వత్రిక ఎన్నికల సమయంలో ఎస్సీ వర్గీకరణ చేస్తామంటూ రాష్ట్ర నాయకులు ఇచ్చిన హామీని కేంద్ర నాయకత్వం ఆమోదించకపోవడం బాధాకరమని ఆందోళన వ్యక్తం చేశారు. ఆగస్టు రెండవ వారంలో హైదరాబాద్‌లో జరగనున్న పోరాట సభను విజయవంతం చేయాలని మాదిగ కులస్తులను కోరారు. సమావేశంలో బండారి సురేందర్ మాదిగ, జన్ను దినేష్, కుమ్మరి రాజయ్య, అక్కెనకుంట వెంకటస్వామి, కుమ్మరి వెంకటస్వామి, జేరిపోతుల సారంగపాణి, గంగారపు శ్రీనివాస్, శనిగరపు రవిందర్, జేసతీష్ పాల్గొన్నారు.

హనుమకొండలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ధర్నా చేస్తున్న పలు ప్రజా సంఘాల నాయకులు




మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రధాని మోదీ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు బంక సరళ, నాయకులు



# మణిపూర్ ఘటనపై నిరసనల వెల్లువ

మణిపూర్ రాష్ట్రంలో జరిగిన అమానవీయ ఘటనపై నగర వ్యాప్తంగా శనివారం నిరసనలు వెల్లువెత్తాయి. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మహిళలను వివస్త్రను చేసి ఊరేగించి, లైంగిక దాడికి పాల్పడిన దుండగులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈమేరకు కేంద్ర ప్రభుత్వం, మోదీ దిష్టిబొమ్మలను దహనం చేశారు.

- సాక్షి నెట్‌వర్క్



మాట్లాడుతున్న వరంగల్ జిల్లా సామాజిక న్యాయ వేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు సాంబయ్యయాదవ్



హనుమకొండ కాళోజీ విగ్రహం వద్ద నిరసన తెలుపుతున్న టీపీటీఎఫ్ బాధ్యులు



కాశిబుగ్గ జంక్షన్‌లో నిరసన తెలుపుతున్న క్రిస్టియన్ సంఘాల నాయకులు



కాశిబుగ్గ జంక్షన్‌లో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఎస్పీ నాయకులు



కేయూ మొదటి గేట్ వద్ద ప్రధాని దిష్టిబొమ్మను దహనం చేస్తున్న విద్యార్థి సంఘాల నాయకులు

## కేంద్రం వైఫల్యంతోనే అమానుష ఘటనలు



న్యూశాయంపేట: మాట్లాడుతున్న శ్రీనివాస్‌రావు



హసన్‌పర్తి: మాట్లాడుతున్న నాయకులు

న్యూశాయంపేట: కేంద్ర ప్రభుత్వం వైఫల్యంతోనే మణిపూర్‌లో గిరిజన మహిళలపై అమానుష ఘటనలు చోటు చేసుకున్నాయని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు తక్కళ్లపల్లి శ్రీనివాస్‌రావు విమర్శించారు. హనుమకొండ పార్టీ కార్యాలయంలో ఆదరి శ్రీనివాస్ అధ్యక్షతన శనివారం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ మణిపూర్ ఘటన బాధితులకు సంఘీభావం ప్రకటిస్తూ పార్టీ పిలుపు మేరకు ఈనెల 25న దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వివరించారు. అలాగే, ఆగస్టు 7న వేలాది మందితో చలో కలెక్టరేట్ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి, సహాయ కార్యదర్శులు తోట భిక్షపతి, ఎల్లేష్, మంద సదాలక్ష్మి, రాములు, కర్రె లక్ష్మణ్, మునగాల భిక్షపతి, ఓదెలు, సాంబయ్య పాల్గొన్నారు.

**కేంద్ర హోంశాఖ మంత్రి రాజీనామా చేయాలి**

హసన్‌పర్తి: మణిపూర్‌లో చోటుచేసుకుంటున్న అమానవీయ ఘటనలపై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా వెంటనే రాజీనామా చేయాలని సీపీఐ (ఎంఎల్) లిబరేషన్ ఆల్ ఇండియా పార్టీ హనుమకొండ కార్యదర్శి రొయ్యల రాజు డిమాండ్ చేశారు. ఈమేరకు పార్టీ ఆధ్వర్యంలో చింతగట్టు క్యాంప్ సమీపంలో శనివారం నిరసన తెలిపారు.

### ఆత్మకూరు ఇన్‌స్పెక్టర్‌గా రవిరాజ్



కాజీపేట: హనుమకొండ జిల్లా ఆత్మకూరు పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్‌గా డీ.రవిరాజ్‌ను నియమిస్తూ శనివారం రాత్రి సీపీ డాక్టర్ ఏవీ.రంగనాథ్ ఉత్తర్వులు జారీ చేశారు. గత కొద్ది రోజులుగా ఖాళీగా ఉన్న పీఎస్‌కు స్టేషన్ హౌస్ ఆఫీసర్‌గా రవిరాజ్ నియమితులయ్యారు. కాగా, ఆయన నేడో, రేపో బాధ్యతలు స్వీకరించనున్నట్లు సమాచారం.

### సీపీని కలిసిన శాయంపేట ఎస్సై

కాజీపేట: వరంగల్ జిల్లా శాయంపేట మండల నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన డీ.దేవేందర్ శనివారం రాత్రి సీపీ డాక్టర్ ఏవీ.రంగనాథ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈమేరకు సీపీకి పూల మొక్క అందించారు.

### క్రీడాకారుడు పాణిరావుకు నివాళి

వరంగల్ స్పోర్ట్స్: వరంగల్ బ్యాడ్మింటన్ సంఘం బాధ్యుడు కే.పాణిరావు మృతిపై సంఘం సభ్యులు సంతాపం ప్రకటించారు. వరంగల్ క్లబ్‌లో పాణిరావు చిత్రపటానికి శనివారం పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శి రమేష్‌రెడ్డి, అధ్యక్షుడు డాక్టర్ రమేష్‌కుమార్, కోశాధికారి నాగకిషన్, జితేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**కేయూలో మధుమోహన్‌కు..**

కేయూ క్యాంపస్: 20ఏళ్లుగా ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని సైఫాబాద్ పీజీ కళాశాలలో కాంట్రాక్టు లెక్చరర్‌గా పనిచేసిన జీ.మధుమోహన్ ఈనెల 21న మృతిచెందారు. కాగా, ఆయన మృతిపై కాకతీయ యూనివర్సిటీలో కాంట్రాక్టు లెక్చరర్ల అసోసియేషన్ బాధ్యులు శనివారం నివాళులర్పించారు. కార్యక్రమంలో కుక్టా అధ్యక్షుడు డాక్టర్ శ్రీధర్‌కుమార్ లోథ్, బాధ్యులు ఆర్‌డీ.ప్రసాద్, చందులాల్, వెంకటేష్, మధుకర్‌రావు, సురేందర్, తరుణ్, సుధీర్, జేత్యా తదితరులు పాల్గొన్నారు.

## సఖి సేవలపై అంగన్‌వాడీలకు అవగాహన



అవగాహన కల్పిస్తున్న సఖి సిబ్బంది

వరంగల్: బాధిత మహిళలు, బాలికలకు సఖి కేంద్రం అందిస్తున్న సేవలపై అంగన్‌వాడీ టీచర్లు, గ్రూపుల సభ్యులు, మహిళలకు అవగాహన కల్పించినట్లు వరంగల్ సఖి కేంద్రం కోఆర్డినేటర్ శ్రీలత తెలిపారు. కాశిబుగ్గ తిలక్‌రోడ్డులో శనివారం జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ వరకట్న వేధింపులు, లైంగిక దాడులకు గురైనవారు, వ్యభిచార గృహాల్లో మగ్గుతున్న వారు, నిరాదరణకు గురైన మహిళలకు సఖి కేంద్రం అండగా ఉంటుందని వివరించారు. శ్రీనివాసకాలనీలోని ప్రభుత్వ కంటి దవాఖాన సమీపంలో వరంగల్ జిల్లా సఖి కేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బాధిత మహిళలు 181, 1098, 100, 0870 – 3571832 నంబర్లకు ఫోన్ చేసి సత్వరమే సహాయం పొందాలని చెప్పారు. సఖి సిబ్బంది సుధ, నిర్మలాదేవి, అంగన్‌వాడీ టీచర్లు, గ్రూప్ సభ్యులు పాల్గొన్నారు.

## విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి



తేజస్వినిని అభినందిస్తున్న వీసీ రమేష్

కేయూ క్యాంపస్: కళాశాల స్థాయిలోనే విద్యార్థులు ఉన్నత స్థాయి లక్ష్యాలను అలవర్చుకోవాలని కాకతీయ యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ తాటికొండ రమేష్ అన్నారు. హనుమకొండలోని పింగిళి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థి తేజస్వినికి జాతీయ స్థాయి విద్యాసంస్థ గౌహతిలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ టెక్నాలజీలో మాస్టర్ ఆఫ్ ఆర్ట్స్ (డెవలప్‌మెంట్ స్టడీస్)లో ప్రవేశం లభించింది. ఈమేరకు ఆ విద్యార్థిని కేయూలో వీసీ రమేష్, తదితరులు శనివారం అభినందించారు. పింగిళి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రమౌళి, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రామకృష్ణ పాల్గొన్నారు.

## నవయుగ వైతాళికుడు 'దాశరథి'



హన్మకొండ: శ్రీచైతన్య స్కూల్‌లో నివాళి అర్పిస్తున్న ప్రిన్సిపాల్, ఇన్‌చార్జ్, ఉపాధ్యాయులు



కేయూలో తెలుగు విభాగంలో నివాళులర్పిస్తున్న ప్రిన్సిపాల్ బన్న అయిలయ్య, విద్యార్థులు

హన్మకొండ: నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన సాహితీకారుడు, నవయుగ వైతాళికుడు, మహాకవి దాశరథి కృష్ణమాచార్యులు అని శ్రీచైతన్య స్కూల్ ప్రిన్సిపాల్ షేక్ బాషా కొనియాడారు. హనుమకొండలోని శ్రీచైతన్య స్కూల్‌లో దాశరథి కృష్ణమాచార్యులు జయంతిని జరుపుకున్నారు. ముందుగా దాశరథి చిత్రపటానికి ప్రిన్సిపాల్ షేక్ బాషా, ఇన్‌చార్జ్ నాగేశ్వర్‌రావు, ఉపాధ్యాయులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఆర్‌ఐ రాకీ, జోనల్ అకడమిక్ కోఆర్డినేటర్ మహేష్, ఉపాధ్యాయులు రఘు, అజయ్, సతీష్, సుభాష్‌చంద్రబోస్, కిరణ్, కిషన్‌రెడ్డి, విక్రమ్, శ్రీనివాసచారి, గీతారాణి, శిరీష, నరేందర్ పాల్గొన్నారు.

**దాశరథికి ఘన నివాళి**

హన్మకొండ: కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత, మహాకవి దాశరథి కృష్ణమాచార్యుల 99వ జయంతిని హనుమకొండలోని హనుమాన్‌నగర్‌లో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణమాచార్యుల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకుడు చల్ల వెంకటేశ్వర్ రెడ్డి, మనోహర్, కుమార్‌రెడ్డి, శ్రవణ్, రాజ్‌కుమార్, వెంకటేష్, వేణు, రియాజ్, శ్రీనివాస్, రవీందర్, రవికిరణ్, దేవేందర్ పాల్గొన్నారు.

**కేయూలో, ఆర్ట్స్ కళాశాల్లో..**

కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీలోని తెలుగు విభాగంలో, హనుమకొండ సుబేదారిలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలల్లో దాశరథి కృష్ణమాచార్య జయంతి వేడుకలను వేర్వేరుగా శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణమాచార్యుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమాల్లో ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బన్న ఐలయ్య, తెలుగు అధ్యాపకులు డాక్టర్ శంకరయ్య, డాక్టర్ రాజు, డాక్టర్ మామిడి లింగయ్య, గిరిప్రసాద్, సదాశివ్, పుల్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.



కాశిబుగ్గ: గుడిబడిలో..

**దాశరథి కవిత్వం.. ఉద్యమాలకు ప్రేరణ**

కాశిబుగ్గ: మహాకవి దాశరథి కృష్ణమాచార్యుల కవిత్వం.. ఉద్యమాలకు ప్రేరణ అని టీపీటీఎఫ్ అధికార మాసపత్రిక సంపాదకుడు వాడపల్లి అజయ్‌బాబు అన్నారు. దాశరథి కృష్ణమాచార్యుల జయంతి వేడుకలను కాశిబుగ్గ నరేంద్రనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం నిర్వహించారు. ఈ సమావేశంలో టీపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి భోగేశ్వర్, మనోజ్, అశోక్, పూర్ణ, స్వామి, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## పొగాకు ఉత్పత్తులతో అనారోగ్య సమస్యలు




మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ మహేందర్‌జీ, పక్కన డాక్టర్ శ్రీనివాస్, అధికారులు

హన్మకొండ అర్బన్ : పొగాకు ఉత్పత్తుల వినియోగంతో అనారోగ్య సమస్యలు ఉత్పన్నమవుతాయని జిల్లా అదనపు కలెక్టర్ మహేందర్‌జీ అన్నారు. కలెక్టరేట్‌లో శనివారం నిర్వహించిన జిల్లాస్థాయి సమన్వయ సమితి సమావేశంలో ఆయన మాట్లాడారు. పాఠశాల స్థాయి నుంచి విద్యార్థులకు పొగాకు ఉత్పత్తుల వినియోగం వల్ల కలిగే అనర్థాలను తెలియజేయాలని సూచించారు. రామక ఫౌండేషన్ వ్యవస్థాపకుడు, ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ రామక శ్రీనివాస్ మాట్లాడుతూ పొగాకు వాడకంతో కలిగే అనర్థాలపై ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించాలన్నారు. పొగాకు వినియోగం క్రమంగా కేన్సర్‌కు దారితీస్తుందన్నారు. ప్రజలను అప్రమత్తం చేయడానికి ప్రభుత్వం కార్యక్రమాలు చేయాలని కోరారు. ముఖ్యంగా అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా చర్యలు ఉండాలని, చట్టాలను కఠినంగా అమలు చేయాలని కోరారు. డీఎంహెచ్ఓ డాక్టర్ సాంబశివరావు మాట్లాడుతూ జిల్లాలో పొగాకు ఉత్పత్తుల అక్రమ వినియోగంపై అప్రమత్తంగా ఉన్నామని, నిబంధనలు అతిక్రమించిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. జిల్లాలో 1,634 మంది నుంచి చలాన్ల రూపంలో రూ.32.62 లక్షలు వసూలు చేసినట్లు వెల్లడించారు. గ్రామాల్లో 64, పాఠశాలల్లో 149 అవగాహన సదస్సులు నిర్వహించినట్లు తెలిపారు. సమావేశంలో డాక్టర్ భిక్షపతి, డాక్టర్ మదన్‌మోహన్, అనుబంధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## క్లుప్తంగా

### ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి



కాజీపేట: ఆటో డ్రైవర్లు వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ట్రాఫిక్ సీఐ కే.సుజాత సూచించారు. కాజీపేట చౌరస్తాలో ఆటో డ్రైవర్లతో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో సీఐ మాట్లాడుతూ డ్రైవర్లు విధిగా యూనిఫాం ధరించడంతో పాటు వాహనాలకు సంబంధించిన ప్రతీ పత్రం అందుబాటులో ఉంచుకోవాలని చెప్పారు. సమావేశంలో ఎస్సైలు రవికుమార్, ఆటో యూనియన్ నాయకులు, పోలీసులు పాల్గొన్నారు.

**కార్యకర్తలే పార్టీకి పునాది**

హసన్‌పర్తి: కార్యకర్తలే పార్టీకి పునాది అని కాంగ్రెస్ వర్ధన్నపేట నియోజకవర్గ కోఆర్డినేటర్ నమిండ్ల శ్రీనివాస్ అన్నారు. నగరంలోని రెండవ డివిజన్ వంగపహాడ్‌లో బూత్ కమిటీ సమావేశం శనివారం జరిగింది. బూత్ కమిటీ ఇన్‌చార్జ్ రఘు అధ్యక్షతన జరిగిన సమావేశంలో శ్రీనివాస్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రానున్నట్లు తెలిపారు. అందుకు కార్యకర్తలు సైనికుల్లా పనిచేసి, పార్టీ బలపర్చిన అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. కాగా, పలు పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్‌రెడ్డి, పీఏసీఎస్ మాజీ చైర్మన్ పోలం అనిల్‌రెడ్డి, నియోజకవర్గ సోషల్ మీడియా ఇన్‌చార్జ్ తిరుపతి, నాయకులు పొన్నాల అజయ, నర్మెట్ట అనిల్, దోమ రాజు తదితరులు పాల్గొన్నారు.

**డ్రెయినేజీల్లో చెత్త తొలగింపు**

కాశిబుగ్గ: గ్రేటర్ వరంగల్ 19వ డివిజన్ ఓసిటీ అండర్‌గ్రౌండ్ డ్రెయినేజీల్లో పేరుకుపోయిన చెత్తాచెదారం, వ్యర్థాలను పారిశుద్ధ్య కార్మికులు శనివారం తొలగించారు. ఇటీవల కురుస్తున్న వర్షాలకు రోడ్డు నంబర్ -7లోని మురుగునీటి కాలువల్లో చెత్త పేరుకుపోగా, రోడ్డుపై మురుగునీరు పారుతోంది. కార్పొరేటర్ ఓని స్వర్ణలత ఆదేశాల మేరకు సిబ్బంది చెత్తను తొలగించారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, జవాన్ మోహన్, సిబ్బంది, స్థానికులు ఉన్నారు.

**అంత్యక్రియలకు ఆర్థిక సాయం**

కాశిబుగ్గ: గ్రేటర్ వరంగల్ 19వ డివిజన్ సొసైటీ కాలనీకి చెందిన దిడ్డి రాములు(58) అనారోగ్యంతో బాధపడుతూ శనివారం ఉదయం మరణించారు. రాములు మృతదేహాన్ని బీఆర్ఎస్ ఎస్టీ సెల్ నాయకుడు భూక్య మోతీలాల్ నాయక్ సందర్శించి అంత్యక్రియలకు రూ.5 వేలను నిరుపేద బాధిత కుటుంబీకులకు అందజేశారు.

**కాజీపేట ఏసీపీకి అభినందనలు**

మడికొండ: కాజీపేట ఏసీపీగా బాధ్యతలు చేపట్టిన డేవిడ్ రాజ్‌ను పలు పార్టీల నాయకులు శనివారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలిపారు. ఏసీపీని కలిసిన వారిలో కాంగ్రెస్ పార్టీ మాజీ కార్పొరేటర్ తొట్ల రాజుయాదవ్, కాజీపేట మండలం కిసాన్ సెల్ అధ్యక్షుడు నీలం వేణుయాదవ్, పెసుకుల వినయ్, బీఆర్ఎస్ నాయకుడు దర్గా సొసైటీ చైర్మన్ ఊకంటి వనం రెడ్డి, దర్గా సొసైటీ ఉపాధ్యక్షుడు బాబు పాల్గొన్నారు.

**మున్నూరుకాపు సంఘం జిల్లా అధ్యక్షుడిగా మంద శ్రీనివాస్**



ఖిలా వరంగల్: మున్నూరుకాపు సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షుడిగా లక్ష్మీనగర్‌కు చెందిన మంద శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వరంగల్ రైల్వేగేట్ శాంతినగర్‌లో మున్నూరుకాపు హనుమకొండ జిల్లా అధ్యక్షుడు కొత్త దశరథం పటేల్ ఆధ్వర్యంలో పుప్పాల రజనీకాంత్ పటేల్ అధ్యక్షతన శనివారం జరిగిన సమావేశంలో శ్రీనివాస్‌ను ఎన్నుకున్నారు.

**కళావేదిక జిల్లా అధ్యక్షుడిగా శ్రీధర్**



హసన్‌పర్తి: అంతర్జాతీయ సాహిత్య, సాంస్కృతిక, సామాజిక సేవా సంస్థ శ్రీశ్రీ కళావేదిక హనుమకొండ జిల్లా అధ్యక్షుడిగా హసన్‌పర్తికి చెందిన దేశిని శ్రీధర్‌గౌడ్ నియమితులయ్యారు. ఈమేరకు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు కట్ల భాగ్యలక్ష్మి నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం శ్రీధర్‌గౌడ్ నగరంలోని ఓ ప్రైవేట్ కళాశాలలో ఆంగ్ల అధ్యాపకుడిగా పనిచేస్తున్నారు.

**రైల్వే డీఆర్‌ఎంలకు సన్మానం**

కాజీపేట రూరల్: సికింద్రాబాద్ రైల్వే సంచాలన్ భవన్ కార్యాలయంలో డివిజనల్ రైల్వే మేనేజర్లను కాజీపేటకు చెందిన తెలంగాణ రైల్వే జేఏసీ నాయకులు శుక్రవారం రాత్రి మర్యాదపూర్వకంగా కలిశారు. బదిలీపై వెళ్తున్న సికింద్రాబాద్ డివిజన్ పాత డీఆర్ఎం అభయ్‌కుమార్ గుప్తాకు రైల్వే జేఏసీ కన్వీనర్ దేవులపల్లి రాఘవేందర్, చైర్మన్ కోండ్ర నర్సింగరావు, కో కన్వీనర్ లక్ష్మీనారాయణ, బీ.వెంకటేష్, కరుణాకరాచారి, ఎండీ.గౌస్, డీ.ప్రశాంత్ వీడ్కోలు పలుకుతూ కొత్తగా వచ్చిన డీఆర్ఎం భరతేష్ కుమార్ జైన్‌కు పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికి సన్మానించారు.

**శ్వేతార్క ఆలయంలో శ్రావణమాస పూజలు**

కాజీపేట: కాజీపేట స్వయంభూ శ్వేతార్క మూలగణపతి దివ్యక్షేత్రంలో ఆలయ అర్చకులు శనివారం శ్రావణమాస ప్రత్యేక పూజలు నిర్వహించారు. రుక్మిణి, సత్యభామ సమేత వేంకటేశ్వర స్వామికి అభిషేకాలు, అర్చనలు జరిపించారు. కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు అయినవోలు అనంత మల్లయ్య శర్మ సిద్ధాంతి, త్రిగుళ్ల శ్రీనివాస్ శర్మ, హరిస్వామి, రాధాకృష్ణ శర్మ, సాయికృష్ణ శర్మ తదితరులు పాల్గొన్నారు.

**బైక్ చోరీ**

హసన్‌పర్తి: హసన్‌పర్తి మండలం ఎల్లాపురం శివారు బాహుపేట క్రాస్‌వద్ద ఓ బైక్ చోరీకి గురైంది. ఈమేరకు బాధితుడు పోలీస్‌స్టేషన్‌లో శనివారం ఫిర్యాదు చేశాడు. బాహుపేట క్రాస్ ప్రాంతానికి చెందిన బుర్రి మల్లేశం ఈనెల 15న కుటుంబ సభ్యులతో కలిసి హైదరాబాద్‌కు వెళ్లారు. హైదరాబాద్‌కు వెళ్లేటప్పుడు తన బైక్‌ను ఇంటి ముందు నిలిపి ఉంచి వెళ్లారు. ఈనెల 18న తిరిగి ఇంటికి వచ్చిచూసే సరికి బైక్ కనిపించలేదు. ఈమేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సురేష్ తెలిపారు.

**వివాహిత అదృశ్యం**



ఖిలా వరంగల్: వరంగల్ మిల్స్‌కాలనీ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓసిటీ హనుమాన్ టెంపుల్ లేన్‌కు చెందిన ఓ వివాహిత అదృశ్యమైనట్లు ఇన్‌స్పెక్టర్ ముస్క శ్రీనివాస్ తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. వరంగల్ ఓసిటీలో హనుమాన్ టెంపుల్ లేన్ వాటర్ ట్యాంక్ సమీపంలోని రామకృష్ణకు చెందిన అపార్ట్‌మెంట్‌కు లకావతు ఆదిలక్ష్మి, వెంకన్న దంపతులు వాచ్‌మెన్‌గా పనిచేస్తున్నారు. వారికి ఇద్దరు కుమారులు ఉన్నారు. ఈనెల 20వ తేదీన సాయంత్రం భార్యాభర్తలిద్దరు గొడవ పడ్డారు. మరుసటి రోజు తెల్లవారుజామున ఆదిలక్ష్మి బయటికి వెళ్లి తిరిగి ఇంటికి రాలేదు. ఎంత వెతికినా ఆచూకీ లభించకపోవడంతో ఆదిలక్ష్మి అన్న, మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం ఎల్లంపేట గ్రామం లక్ష్మీతండాకు చెందిన బానోతు వీరేందర్ ఫిర్యాదు మేరకు శనివారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ తెలిపారు.

**కూరగాయల మార్కెట్ సందర్శన**

వరంగల్: వరంగల్ లక్ష్మీపురంలోని మోడల్ కూరగాయల మార్కెట్‌ను వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా నూతనంగా నిర్మించనున్న జెడ్పీ కార్యాలయ స్థలాన్ని, ప్రస్తుతం జరుగుతున్న ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు దిడ్డి కుమారస్వామి, చింతాకుల సునీల్, ప్రవీణ్, జేడీఏ మల్లేషం, మార్కెట్ కార్యదర్శి రాహుల్, సూపర్‌వైజర్లు వెంకన్న, కృష్ణ, మార్కెట్ వ్యాపారస్తులు బేతి అశోక్, జారతి శ్రీనివాస్, వెంకన్న, రాజు తదితరులు ఉన్నారు.